ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనది

జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా

విశాలాంధ్ర - కాకినాడ : గురువారం స్థానిక విక్టోరియా వాటర్ వర్క్స్‌లోని స్మార్ట్ సిటీ సమావేశ మందిరంలో కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ సీహెచ్ నాగనరసింహా రావు అధ్యక్షతన 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ, జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా, జిల్లా ఎస్పీ ఎస్. సతీశ్ కుమార్, కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని రూపొందించిన బ్రోచర్‌ను ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, జిల్లా కలెక్టర్, ఎస్పీ తదితరులు ఆవిష్కరించారు. అనంతరం ఓటు హక్కు వినియోగం, ఆవశ్యకతను తెలియపరుస్తూ కాకినాడ కమిషనర్ సీహెచ్. నాగనరసింహా రావు అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ అందరికీ జాతీయ ఓటర్ల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. భారతదేశం వంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా వినియోగించుకునేలా భారత ఎన్నికల సంఘం కృషి చేస్తుందన్నారు. ఓటు హక్కు వినియోగంలో కులం,మతం, డబ్బులకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ ఎస్.సతీశ్ కుమార్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2011 నుంచి జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవంగా నిర్వహించు కుంటున్నామన్నారు. జిల్లాలో రానున్న ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతంగా, సురక్షితమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక కృషి చేయనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా ఓటు నమోదు చేసుకున్న యువతకు ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ, ప్రజా ప్రతినిధుల చేతులు మీదుగా ఏపిక్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం సీనియర్ ఓటర్లను సత్కరించారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని వ్యాసరచన, వక్తృత్వ, పోస్టర్ తయారీ వంటి అంశాలపై వివిధ కళాశాల, పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంస పత్రాలు ప్రదానం చేశారు. ఏఈఆర్‌ఓలు, బీఎల్వోలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ఆర్జేడీ, డీఈవో జీ నాగమణి, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, వివిధ రాజకీయ పార్టీల ప్రకృతినిధులు ఆర్ వెంకటేశ్వరరావు(వైఎస్సార్ సీపీ), జీ సాయిబాబా(తెదేపా), ఎస్. అప్పారావు(బీఎస్పీ) ఇతర పార్టీల ప్రతినిధులు, నూతనంగా నమోదు చేసుకున్న వివిధ కళాశాలల యువ ఓటర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య శ్రీ ద్వారా రూ.25 లక్షల వైద్యం

విశాలాంధ్ర - జగ్గంపేట : వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఇక నుండి రూ.25 లక్షల వరకు ప్రభుత్వం ఉచిత వైద్యం అందిస్తోందని కాకినాడ జిల్లా జెసియస్ కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ అన్నారు. జగ్గంపేటలో కొన్ని కుటుంబాలకు ఆయన గురువారం ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రఘు రామ్ మాట్లాడుతూ దురదృష్టవ శాత్తు కుటుంబంలో ఎవరికైనా

జబ్బు చేసినా, ప్రమాదం సంభవించినా ఈ పథకం కింద ఉచితంగా చికిత్సలు అందుతాయన్నారు. ప్రభు త్వం ఈ పథకం కింద వైద్య ఖర్చుల పరిమితిని రూ.25 లక్షలకు పెంచిందని, రాష్ట్రంలో 1.48 కోట్ల స్మార్ట్ కార్డులను వైద్య శాఖ ముద్రించిందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల వారీగా కార్డుల పంపిణీ చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 1,04,326 కార్డుల పంపిణీ పూర్తి అయ్యింద న్నారు. 2007లో ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీని ప్రవేశ పెట్టారని, వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీ సేవలను 1,059 రోగాల నుంచి 3,257 రకాల రోగాలను పెంచారని తెలిపారు. ఆరోగ్య శ్రీ ఆసరా కింద చికిత్స అనంతరం అందిస్తున్న భృతి సిఎం జగన్ అందిస్తున్నారన్నారు. అటువంటి ముఖ్య మంత్రిని మరొకసారి గెలిపించుకుంటే పేదలు బాగుంటారన్నారు. ఈ కార్యక్ర మంలో వైసిపి నాయకులు గొల్లపల్లి శ్రీను, కిలపర్తి వీరబాబు, కాపవరపు ప్రసాద్, నీలపల్లి అప్పారావు, రెడ్డి భాను ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై పోలీసుల దాడి : ఇరువురి అరెస్ట్

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని గుర్రంపాలెంలో బెల్ట్ షాపులపై గురువారం పోలీసులు దాడి చేసి ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఎస్ఐ నాగార్జున రాజు తెలిపిన వివరాల ప్రకారం అక్రమంగా మద్యం అమ్ముతున్నారని వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి గుర్రంపాలెంలో ఉన్న గండికోట

సత్యనారాయణ షాపును తనిఖీ చేయగా 43 మద్యం బాటిళ్లు లభించాయి. గండికోట వీర రాఘవులు షాపును తనిఖీ చేయగా 30 బాటిల్స్ లభించాయి. ఆ బాటిల్స్‌ను సీజ్ చేసి ఆ ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్టు ఎస్ఐ నాగార్జున రాజు తెలిపారు.

నేడు మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ

విశాలాంధ్ర - మండపేట : భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగును పంచిన బాబా సాహెబ్ అంబేద్కర్, దేశం కోసం పనిచేసి తన జీవితాన్ని పేదలకు అంకితం చేసిన మాజీ ఉపప్రధాని బాబూజగజ్జీవన్ రామ్‌ల విగ్రహాలు అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నడిబొడ్డున తొలిసారిగా కొలువు తీరనున్నాయని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ వర్గాలకు

చెందిన నాయకులు పేర్కొన్నారు. పట్టణంలో ఎన్టీఆర్ జంక్షన్ వద్ద ఏర్పాటుకానున్న విగ్రహాలను నాయకులు మందపల్లి రవికుమార్, మీగడ శ్రీనివాస్, షేక్ అలీఖాన్ బాబా, సయ్యద్ రబ్బానీ, ముమ్మిడివరపు బాపిరాజు, ఉండ్రాజవరపు అర్జున్, సన్నాల ధనరాజు, జొన్నపల్లి సత్తిబాబులు సందర్శించారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రవి కుమార్, బాపిరాజు, అర్జున్‌లు మీడియాతో గురువారం మాట్లాడారు. శుక్రవారం రిపబ్లిక్ డేను పురస్కరించుకుని మహాను భావుల విగ్రహాలను ఆవిష్కరించనున్నామని చెప్పారు.

ఓటుహక్కు ప్రజాస్వామ్యానికి పునాది

విశాలాంధ్ర - ఆలమూరు : ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని తహసీల్దారు బిపి శెట్టి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఆలమూరు, పలు గ్రామాల్లో గురు వారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగం, ఓటు హక్కుపై అవగాహన కల్పించగా, ఓటు హక్కు

వినియోగించుకుంటామని గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు. 18 ఏళ్ల నిండిన ప్రతీ ఒక్కరూ ఓటుహక్కు పొందాలని, మంచి ప్రభుత్వాలను ఎన్నుకునేందుకు ఓటును ఆయుధంగా వాడుకోవాలన్నారు. ఈ మేరకు సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా అధ్యక్షతన ఆలమూరులో మహిళలకు, చిన్నారులకు ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం సీనియర్ ఓటర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, వీఆర్వోలు, చిన్నారులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని తరిమికొడదాం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మతోన్మాద బిజెపిని తరిమికొట్టడం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని రాష్ట్ర కిసాన్ సెల్ కో - ఆర్డినేటర్ ఉమ్మిడి వెంకట్రావు అన్నారు. ఈ మేరకు కాకినాడలో జరిగే కాంగ్రెస్ పార్టీ సమావేశానికి హాజరయ్యే నాయకులు, కార్యకర్తల వాహనాలకు ప్రత్తిపాడులో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు ధర్నాలకోట శ్రీను, రాష్ట్ర బీసీ సెల్ కోఆర్డినేటర్ కొల్లు వీరగణేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర - కాకినాడ : ఎపి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు వైద్య ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని రెండు రోజుల నిరసన కార్యక్రమంలో భాగంగా రెండవరోజు నిరసన తెలియజేసిన జిజిహెచ్ కాకినాడ బ్రాంచిని ఉద్దేశించి ఎపి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ బుడ్డిగ స్వామిరాజు మాట్లాడారు. సిపిఎస్(జిపిఎస్) రద్దు చేసి పాత పెన్షన్ పథకం అమలు చేయాలని, రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ జీతం ఎన్‌క్యాష్ మెంట్ బిల్ వెంటనే చెల్లించాలని, జూన్ 2014 నుంచి ఇప్పటి వరకు నియమితులైన కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని క్రమబద్ధీకరణ చేయాలని కోరారు. సర్వీసులో ల్యాబ్ టెక్నీషియన్‌గా ట్రైనింగ్ పూర్తి చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు తక్షణమే ప్రమోషన్స్ ఇవ్వాలని, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అన్ని ప్రభుత్వ వైద్య

కళాశాలలో మలేరియా కార్యాలయాలు, టిబి సెంటర్, డిఎంహెచ్ఒ, ఎహెచ్ జిల్లా ఆసుపత్రిల్లోను ల్యాబ్ సూపర్ వైజర్, ల్యాబ్ టెక్నీషియన్ జిఆర్ఐ పోస్టులను మంజూరు చేయాలని అన్నారు. బ్రాంచి అధ్యక్షులు కట్టిమేను మోహన్‌రావు మాట్లాడుతూ 12వ పిఆర్‌సి నివేదిక ఆలస్యం అయినందున మధ్యంత ఉపశమనం(ఐఆర్) 36శాతం మంజూరు చేయాలని, కాంట్రాక్ట్ బేసిస్ ఉద్యోగులతో సమానంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 35 రోజులు క్యాజువల్ లీవ్స్ మంజూరు చేయాలన్నారు. బ్రాంచి కోశాధికారి వట్టిప్రోలు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ సామాన్య ఆసుపత్రులలో, అన్ని జిల్లా ఆసుపత్రులలో బెడ్‌స్ట్రింల్ ప్రకారం ఎం ఎన్ ఒస్, ఎఫ్ ఎన్ ఒస్, రేడియో గ్రాఫర్స్, ఇసిజి టెక్నీషియన్స్ పోస్టులను నియమించాలని, పార్మసిస్టులకు,ఇసిజి టెక్నీషియన్ మొదలగు వారికి ఆరోగ్యశ్రీ స్టాఫ్ ఇన్సెంటివ్ చెల్లించాలని అన్నారు. . బ్రాంచి ఉపాధ్యక్షులు ఎస్. రాజుబాబు, బ్రాంచి సహాయ కార్యదర్శులు వి. సత్యనారాయణ, కె. పండు, సభ్యులు టి. మంగతాయారు, సోము లింగేశ్వరరావు, కె. లక్ష్మీనారాయణ, కె. వెంకట్, కె. యక్రధర్ యాదవ్, ఎస్‌వివి సత్యనారాయణ, డి. శ్రీనివాస్, కె. మోహన్, కాశీ విశ్వనాథ్, వై. గంగాభవాని, ఎస్‌కె అఫ్మా హస్సేన్, ఎంఎన్‌ఒస్, ప్రశాంత్, జిలాని, కె. శ్రీనివాస్, వి. అయ్యప్పసాగర్, సెక్యూరిటీ సిబ్బంది, అనిల్ కుమార్, జాన్‌బాబు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులతో ముందడుగు

మంత్రి పినిపే విశ్వరూప్

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం నియోజకవర్గంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులే ధ్యేయంగా ముందుకు వెళుతున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తెలి పారు. గురువారం మంత్రి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజక వర్గంలో పలు అభివృద్ధి

పనులు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమలాపురం నియోజకవర్గంలోని గ్రామ ప్రజలకు మంచినీటి సరఫరా మెరుగుపరిచే విధంగా జల జీవన మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. తాగునీటి సమస్యను పరిష్కరించే విధంగా ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణాలు చేపట్టి మంచినీటి సరఫరా జరిగే విధంగా పనులు చేపడుతున్నామన్నారు. అనంతరం మంత్రి అమలాపురం రూరల్ మండలం తాండవపల్లి గ్రామంలో 51 లక్షల రూపాయలతో చేపట్టిన జల జీవన మిషన్ పనులతో పాటు రెండు ఓవర్ హెడ్ ట్యాంకులు పనులకు శంకుస్థాపన చేశారు. అల్లవరం మండలం అమలాపురం నుండి బెండమూర్లంక వరకు ఆర్ అండ్ బి బీటీ రోడ్డు 8 కోట్ల 12 లక్షల రూపాయల పనులకు శంకుస్థాపన చేశారు. హౌసింగ్ కాలనీ లేఔట్‌లో శాశ్వత మంచినీటి కార్యక్రమానికి 57 లక్షల 19 వేల రూపాయల ఖర్చుతో చేపట్టే పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అల్లవరం మండలం గొర్లంక గ్రామంలో జల జీవన మిషన్ ఫేజు టు పనులు కోసం 20 లక్షల రూపాయలతో పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అల్లవరం మండలం గురుకుల పాఠశాల నుండి మొగుళ్ళమూరు వరకు 5 కోట్ల 40 లక్షల రూపాయల విలువ గల రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు అమలాపురం పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ, శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్, సర్పంచ్ ఆర్ విజయలక్ష్మి, జడ్పిటిసి కే గౌతమి, ఎంపీపీ ఎల్ల శేషగిరి, డిఇ రాంబాబు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కేఎస్ఆర్‌కు అరుదైన గౌరవం

- 28 ఏళ్లుగా ఎన్‌సీసీ సేవలకు దక్కిన పురస్కారం

- నేవెల్ అధికారి హొదా

విశాలాంధ్ర - మండపేట : మండపేటకు చెందిన భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కరుటూరి శ్రీనివాసరావుకు అరుదైన గౌరవం దక్కింది. 28 ఏళ్ళ పాటు ఎన్‌సిసి భౌతిక శాస్త్ర అధ్యాపకునిగా విశేషసేవలు అందించగా భారత ప్రభుత్వం గుర్తింపు ఇచ్చింది. నెవెల్ క్యాడర్‌లో అత్యుత్తమ విభాగంగా భావించే లెఫ్టినెంట్ కమాండర్

ర్యాంకును భారత్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జారీ చేశారు. మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతికశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కేఎస్ఆర్ ఈ అవకాశం దక్కించుకున్నారు. ఎన్‌సిసిలో 28 సంవత్సరాలు విశేష సేవలు అందించారు. సెంట్రల్ గెజిట్ ఆఫ్ ఇండియా ద్వారా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లెఫ్ట్ నెంట్ కమాండర్ ర్యాంక్ ప్రదానం చేశారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టికెవి శ్రీనివాసరావు తెలిపారు. డాక్టర్ కరుటూరి శ్రీనివాసరావుకు ఈ అరుదైన గౌరవం దక్కింది. ఈ సందర్భంగా ఆరవ ఆంధ్ర నావెల్ యూనిట్ కాకినాడ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్ట్ నెంట్ కమాండర్ అక్షయ్ అరుణ్ కెఎస్ఆర్‌కు హొదా అందజేశారు. ఈ సందర్భంగా లెఫ్టినెంట్ డాక్టర్ కేఎస్ఆర్‌ను కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మండపేట పురప్రముఖులు అభినందించారు.

భారత వికాసమే ముఖ్య ఉద్దేశం

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండలంలోని సూర్యారావుపేట, నవాబుపేట, చొప్పెల్ల గ్రామాలలో సర్పంచుల అధ్యక్షతన కొత్తపేట బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్ ఆధ్వర్యంలో గురువారం వికసిత్ భారత సంకల్పయాత్ర సభా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా భారతదేశంలో పూర్తిస్థాయిలో స్వయం సమృద్ధి సాధించి అభివృద్ధి చెందేలా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. ఈవోపీఆర్డి రాజ్ కుమార్,మండల బిజెపి అధ్యక్షులు నాగిరెడ్డి స్వామి, ఉపాధ్యక్షులు వై.కృష్ణమాచార్యులు, వైద్యురాలు డాక్టర్ సువర్చలా నాయుడు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జొన్నకూటి రాజు కుటుంబాన్ని పరామర్శించిన నారా భువనేశ్వరి

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలే శ్వరపురం మండలం నల్లూరు గ్రామంలో నిజం గెలవాలి కార్యక్రమంనకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరికి అపూర్వ స్వాగతం లభించింది. గత ఏడాది సెప్టెంబర్ నెలలో స్కిల్ డెవలప్మెంట్ స్కామ్‌లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు కలత చెంది నల్లూరుగ్రామానికి చెందిన జొన్నకూటి రాజు (51) గుండె పోటుతో మృతి చెందారు. అతని కుటుంబ సభ్యులను నారా భువనేశ్వరి గురువారం పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ తరుపున మూడు లక్షల రూపాయలు చెక్‌ను జొన్నకూటి రాజు భార్య మార్తమ్మకు నారా భువనేశ్వరి అందచేశారు. భువనేశ్వరి వెంట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, రెడ్డి సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దీప్తి పాఠశాలలో ముందస్తు గణతంత్ర వేడుకలు

విశాలాంధ్ర - మామిడికుదురు : గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మామిడికుదురు దీప్తి పాఠశాలలో విద్యార్థులు గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. త్రివర్ణ పతాకాన్ని చేతపట్టి పిరమిడ్ ఆకారంలో నిలచి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా దీప్తి విద్యాసంస్థల కరస్పాండెంట్ డివివి సత్యనారాయణ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినా 1950వ దశకంలోనే దేశానికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించిందని వివరించారు.

ప్రజావసరాల దృష్ట్యా వంద పడకల ఆసుపత్రి

విశాలాంధ్ర - అనపర్తి : వైద్యునిగా తనకున్న అనుభవాన్ని బట్టి నియోజకవర్గ ప్రజల వైద్య అవసరాల దృష్ట్యా 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి 100 పడకల ఆసుపత్రిగా చేసినట్టు ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి

అన్నారు. గురువారం స్థానిక వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనాల నిర్మాణానికి మంజూరైన రూ.13.85 కోట్ల పనులకు ఎమ్మెల్యే సత్తి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమకు కానీ తమ నాయకులకు కానీ ఎవరికి ఏ విధమైన ముడుపులు చెల్లించనవసరం లేదని నాణ్యత విషయంలో రాజీ పడతే ఉపేక్షించేది లేదని ఇంజనీరింగ్ అధికారులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య విధాన పరిషత్ జిల్లా ఆసు పత్రుల సమన్వయకర్త డాక్టర్ సనత్ కుమారి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ వారా కుమారి, స్థల దాత వారసులు ద్వారంపూడి వెంకటరెడ్డి, ద్వారంపూడి బుల్లియ రెడ్డి, ద్వారంపూడి శివారెడ్డి, ఆస్పత్రి నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇసుక, మట్టి అక్రమ రవాణాను అరికట్టాలి

విశాలాంధ్ర - పి గన్నవరం : పి గన్నవరం మండలం యర్రంశెట్టి వారి పాలెం గ్రామంలో విచ్చలవిడిగా జరుగుతున్న ఇసుక, మట్టి అక్రమ రవాణాను అరికట్టాలని టిడిపి, జనసేన పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల టిడిపి, జనసేన నాయకులు యర్రంశెట్టి

వారి పాలెంలో జరుగుతున్న అక్రమ, ఇసుక మట్టి రవాణాను అరికట్టాలని కోరుతూ నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ అక్రమ, ఇసుక మట్టి రవాణా వలన గ్రామంలోని సతీష్ చంద్ర వారిది శిధిలావస్థకు చేరుకుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, టిడిపి, జనసేన పార్టీల మండల అధ్యక్షులు సత్తిబాబు, సాదనాల జేడి, జనసేన జిల్లా కార్యదర్శి వాసంశెట్టి కుమార్, నాయకులు అంబటి కోటేశ్వరరావు, యర్రంశెట్టి తాతకాపు, నక్క సత్యనారాయణ, మేడిది సాయిబాబు, పెచ్చెట్టి వెర్రియ్య, యల్లమెల్లి చిట్టిబాబు, శేరు శ్రీను, యాండ్ర శ్రీను, తాటికాయల వెంకటేష్, తేగడ వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం

విశాలాంధ్ర - సామర్లకోట : నవరత్నాలు పథకంలో భాగంగా ప్రతీ పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని పెద్దాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి దవులూరి దొరబాబు పేర్కొన్నారు.

సామర్లకోట మండలం బ్రహ్మానందపురం గ్రామంలో పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాల లే అవుట్‌లో నవర గ్రామానికి చెందిన లబ్దిదారులతో దొరబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల మనసులో సుస్థిర స్థానం దక్కించుకున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, సర్పంచ్ దమ్ముల లక్ష్మణరావు, తాటికొండ అచ్చిరాజు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన నానాజీ

విశాలాంధ్ర - కరప : తదేకం ఫౌండేషన్ వారి సహకారంతో కొత్తపేట ప్రాంతంలో జనసేన నాయకులు యాళ్ల వీర వెంకట సత్యనారాయణ స్వగృహంలో ఏర్పాటు చేసిన 2వ కుట్టు శిక్షణా కేంద్రాన్ని జనసేన పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పంతం నానాజీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు శిక్షణ వినియోగించుకుని స్వయం ఉపాధి పొందాలని నైపుణ్యం సంపాదించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తదేకం ఫౌండేషన్ ప్రతినిధి చావ్వకుల సందీప్, జనసేన నాయకులు బోగిరెడ్డి కొండబాబు, భోగిరెడ్డి గంగాధర్, పేకెటి ప్రసాద్, భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కాట్రేనికోన తహసీల్దార్‌గా రాంబాబు

విశాలాంధ్ర - కాట్రేనికోన : కాట్రేనికోన మండల తహసీల్దార్‌గా యడ్ల రాంబాబు బాధ్యతలు స్వీకరించారు. ముమ్మిడివరంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేసి ఆయన పదోన్నతి పై వచ్చారు. ఈయన నియామకం తాత్కాలికమే. ఎన్నికలు దృష్ట్యా బదిలీ అవుతారని తెలిసింది. ఇప్పటి వరకూ కాట్రేనికోన తహసీల్దార్‌గా పనిచేసిన వివివి సత్యనారా



యణ అమరావతిలోని రెవిన్యూ విభాగంలో బాధ్యతలు చేపట్టారు.

కుల గణన సర్వే ఎంపీడీవో పరిశీలన

విశాలాంధ్ర - సీతానగరం: ఎంపిడిఓ కె. రమేష్ గురువారం ఆకస్మికంగా మునికూడలి గ్రామంలో జరుగుతున్న కుల గణన సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల

గణన పారదర్శకంగా వేగ వంతంగా జరగడానికి అన్ని విధాలా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకూ సీతానగరం మండల వ్యాప్తంగా 74 శాతం కుల గణన సర్వే పూర్తయ్యిందన్నారు. 26 శాతం సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సూర్య కుమారి, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

గోపాలపురం నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జిగా తానేటి వనిత

విశాలాంధ్ర-దేవరపల్లి: గోపాలపురం నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జిగా రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత నియ మితులయ్యారు. ఈ మేరకు గురువారం దేవరపల్లి మండలం ఎర్నగూడెం గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇటీవల క ముఖ్యమంత్రి వైయస్

జగన్మోహన్ రెడ్డి రాబోవు అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కొంతమంది ఎమ్మెల్యేలను నియోజవర్గాలకు మార్చారు. ఈ మేరకు గోపాలపురం సిట్టింగ్ ఎమ్మెల్యే తలారి వెంకట్రావును కొవ్వూరు ఇన్‌చార్జిగా నిర్మించారు. కొవ్వూరు ఎమ్మెల్యే రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనితను గోపాలపురం నియోజకవర్గం కు మార్చారు. రెండు నియోజకవర్గాలు ఎస్సీ రిజర్వు. ఈ సందర్భంగా వైసిపి గోపాలపురం నియోజకవర్గ నేతల సమక్షంలో గోపాలపురం నియోజకవర్గ కార్యకర్తలు స్వాగతం పలికి కేకును కట్ చేశారు.

వైకాపా శ్రేణులు పార్టీ విజయానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-కొవ్వూరు : వైకాపా శ్రేణులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాజంపేట ఎంపీ, ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి అన్నారు. కొవ్వూరు యువరాజ్ ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించిన వైకాపాశ్రేణుల

సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఉపయోగకరమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. వీటివల్ల పేద మధ్యతరగతి ప్రజల జీవితగమనం మరింత మెరుగైందన్నారు. కొవ్వూరు ఇన్చార్జిగా నియమితులైన గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావును జరగబోయే ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. కొవ్వూరు నియోజకవర్గానికి ఎన్నో సేవలు అందించిన హోం మంత్రి తానేటి వనితను అభినందించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, జిల్లా వైకాపా అధ్యక్షులు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ప్రభుత్వ సలహాదారు రాజీవ్ కృష్ణ, నిడదవోలు ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు, కొవ్వూరు మున్సిపల్ చైర్మన్ భావన రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం

విశాలాంధ్ర- దేవరపల్లి: సమాజంలో పేదరికం ఏ విద్యార్థికి అడ్డంకిగా కారాదని లక్ష్యంతో ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్నామని దేవరపల్లి మండల మానవతా చైర్మన్ బలుసు సత్యనారాయణ అన్నారు. దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామానికి చెందిన ఎ. నిర్మలకు ఆర్థిక సాయం అందిస్తున్న సందర్భంగా ఆయన

మాట్లాడుతూ ఏలూరు సిఆర్‌ఐటి ఉమెన్స్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్న పేద విద్యార్థికి మానవత సంస్థ సభ్యులు సి ఆర్రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చల సాన ప్రసాద్ అరుణ గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా నిర్మల 40 వేల రూపాయలు కాలేజీ ఫీజు చెల్లించారు. ఈ కార్యక్రమంలో మానవత సభ్యులు విజయలక్ష్మి, లలిత, గీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా మానవతా చైర్‌పర్సన్ అడుసుమిల్లి నిర్మలకు అభినందనలు తెలిపారు

ఓటు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - కొవ్వూరు :జాతీయ ఓటర్లు దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతున్నామని మాలమహాసభ జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ బొంతా శ్యామ్ రవి ప్రకాష్ తెలిపారు రాజ్యాంగం లోని 326వ అధికారణ ద్వారా వయోజనులందరికి బాబాసాహెబ్ అంబేద్కర్ ఓటు హక్కు కల్పించారని పేర్కొన్నారు. ఆర్టికల్ 14ప్రకారం సమానత్వం హక్కు కల్పించిన మహనీయులు అని అన్నారు. దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి కి ఏ ఓటు

హక్కువుందో సామాన్య మైన వ్యక్తి కి కూడా అదే ఓటు హక్కు ఉందని ఓటును దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - ముమ్మడివరం : 18 సంవత్సరాల నిండిన యువతీ, యువకులందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవడం వలన ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు అని ఓటరు నమోదు అధికారి జి. సత్యవాణి అన్నారు. ముమ్మిడివరం తహశీల్దార్ కార్యాలయం, పీపుల్ సర్వీస్

ఆర్గనైజేషన్ చైతన్య వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సిహెచ్ విజయశ్రీ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో ఎన్నికలు కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. ఓటరు లందరూ తమ ఓటు హక్కును ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా నిర్భయంగా వినియోగించుకోవాలని కోరారు. నగర పంచాయతీ కమిషనర్ జి. లోవరాజు మాట్లాడుతూ కొత్తగా నమోదైన ఓటర్లందరూ ఎన్నికలలో మంచి వ్యక్తిని ఎన్నుకోవడంలో కులం, మతం, ప్రాంతం, వర్గం అంశాలను పక్కనపెట్టి మంచి పరిపాలన అందించే నాయకుడిని ఎన్నుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించినట్టు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం మండలం జడ్పిటిసి కుడిపూడి శంకర్రావు, పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు కే వెంకటేశ్వరరావు, చైతన్య, సెక్రెటరీ రాంజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ పరిమళ తదితరులు పాల్గొన్నారు.

ఆమ్ ఆద్మీ ర్యాలీ

విశాలాంధ్ర - కొవ్వూరు : అవినీతి రహిత పాలన కోసం, ఉత్తమ విద్యా వైద్యం కోసం సామాజిక మార్పు తీసుకురావాలనే సదుద్దేశంతో ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వూరు వాటర్ ట్యాంక్ వద్దనున్న అంబేద్కర్

విగ్రహం నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి ఆర్.మణి నాయుడు మాట్లాడుతూ అవినీతిరహిత పాలనే ఆమ్ ఆద్మీ పార్టీ లక్ష్యమన్నారు. రాష్ట్ర కన్వీనర్ సిరా రమేష్ , రాష్ట్ర లీగల్ సెల్ మెంబరు మన్నవ రఘురాం, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

ఏపీ ప్రభుత్వ పెన్షనర్ల ధర్నా

విశాలాంధ్ర - చాగల్లు : చాగల్లు మండల ఎపి ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం అపరిష్కృత సమస్యల పరిష్కారం కొరకు ర్యాలీ గా వెళ్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.కరువు

భత్యం బకాయిలను వెంటనే విడుదల చేయాలని,పి ఆర్సీ బకాయిలు చెల్లించాలని 11వ పిఆర్సీ మాదిరిగా పెన్షన్ చెల్లించాలని నినాదాలు చేసారు. సంఘ ఉపాధ్యక్షుడు డి. నాగేశ్వరరావు, కార్యదర్శి కేవి ఎస్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన వినతి పత్రం డిప్యూటీ తహశీల్దార్ కె. నిరంజన్‌కు అందజేసారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు కే సత్యవాణి,దాసరి నాగేశ్వరరావు,వెత్సా గంగాధరం తదితరులు పాల్గొన్నారు.

మహిళా ద్రోహి సీఎం జగన్

విశాలాంధ్ర - పాలకొల్లు: రాష్ట్రంలో మహిళా ద్రోహి సీఎం జగన్ అని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. గురువారం పాలకొల్లులో తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, మహిళలను జగన్ ఏ విధంగా మోసం చేశాడో దగా చేశాడో వివరించారు. అధికారం కోసం జగన్ కు పచ్చి అబద్ధాలు ఆడడం అలవాటు అయిపోయిందన్నారు. నోరు తెరిస్తే అక్క చెల్లెళ్లు అని కల్లబొల్లి మాటలు చెప్పే జగన్, ఆచరణలో మహిళలను నిట్టనిలువునా మోసం చేస్తున్నాడని ఎమ్మెల్యే ఆరోపించారు.

విద్యార్థులకు ట్యాబు, స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-పెంటపాడు: మండలంలోని ప్రభుత్వ పోస్ట్ బేసిక్ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు టాబ్స్,10 వ తరగతి విద్యార్థులకు ట్యాబు లు,స్టడీ మెటీరియల్ గురువారం పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు అరుణ అధ్యక్షతన పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ -1 శ్రీనివాస్, ఎంఈఓ- 2, టీవీ రామకృష్ణ, గ్రామ సర్పంచ్ తాడేపల్లి సూర్య కళ, ఎంపీటీసీ-3 రెడ్డి సూరిబాబు, ఉప సర్పంచ్ కొవ్వూరి ప్రసాద్ రెడ్డి , పేరెంట్స్ కమిటీ చైర్మన్ కళింగ లక్ష్మణరావు, వైకాపా జిల్లా కార్యదర్శి అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ విద్యా రంగానికి పెద్దపీట వేశారన్నారు. విద్యార్థుల చదువు కొరకు ప్రభుత్వమే ఉచితంగా పుస్తకాలు, బూట్లు, బ్యాగులు, ఇస్తుందని, నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఈ ట్యాబుల ద్వారా విద్యార్థులు ఆన్లైన్ క్లాసులను సులువుగా నేర్చుకోవడానికి వీలపడుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తాడేపల్లి ఈశ్వరరావు,జయబాబు, యు. రాజు, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో సునీత సేవలు అభినందనీయం

విశాలాంధ్ర -భీమడోలు : జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన భీమడోలు పంచాయతీ సర్పంచ్ పాము సునీత మాన్ సింగ్ అందరికి ఆదర్శ మని జిల్లా కలెక్టర్ యస్ కె భరత్ పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఆమెను కలెక్టర్, జిల్లా అధికారులు సన్మానించారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ చూపించిన చొరవ అభినందనీయమని అన్నారు.

మహిళలను మోసగించిన వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర-తణుకు: వైసీపీ ప్రభు త్వం అధికారంలోకి వచ్చి నాలుగు న్నర సంవత్సరాలుగా మహిళలను కల్లబొల్లి కబుర్లతో అబద్ధపు ప్రచారాలతో మోసం చేస్తున్నదని తెదేపా తణుకు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. గురువారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జీతాలు పెంచమని వేడుకున్న అంగన్వాడీలపై కక్షకట్టి ఉక్కుపాదం మోపారన్నారు. ఆసరా కింద మహిళలను ఉద్ధరిస్తాననడం సిగ్గుమాలిన చర్య అన్నారు. అంతర్జాతీయ వేదికలపై మహిళల్ని నిలబెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి తామారపు రమణమ్మ, పట్టణ మహిళా అధ్యక్షురాలు కుప్పాల ఇందిరాదేవి, తదితరులు పాల్గొన్నారు.

పెంటపాడు ఎస్ఐగా మోహన్‌రావు బాధ్యతలు

విశాలాంధ్ర - పెంటపాడు: పెంటపాడు ఎస్.ఐ.గా బి.మోహన్ రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఉన్న ఎస్ఐ డి. హరికృష్ణ ను వి ఆర్ కు బదిలీ చేశారు. భీమవరం రూరల్ లో పని చేస్తున్న మోహన్ రావు పెంటపాడుకు బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు పరిరక్షణకు, మహిళా సంరక్షణకు కృషి చేస్తానన్నారు. గంజాయి,మాదకద్రవ్యాలపై ఉక్కు పాదం మోపుతానని, కోడిపందాలు జూదం పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు ఫిర్యాదులపై సత్వరం స్పందించి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.

భారీగా తెలంగాణ మద్యం పట్టివేత

విశాలాంధ్ర - వేలేరుపాడు : మండలంలోని కట్కూరు లో అక్రమంగా భారీగా విక్రయిస్తున్న తెలంగాణ మద్యాన్ని కుక్కునూరు సి ఐ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ శాఖ గురువారం పట్టుకుంది. ఆ గ్రామానికి చెందిన ముత్తు పోయిన రాంబాబు అనే వ్యక్తి తెలంగాణ రాష్ట్రం నుంచి మద్యం తెచ్చి అధిక ధరలకు అమ్ముతున్నాడని తెలిపారు. అతని కిరాణా దుకాణంలో తనిఖీలు నిర్వహించగా ఇంటి లోపల మెన్షన్ హౌస్ 144, ఓఏబి 120, బీరు 371 మద్యం సీసాలు దొరికాయనన్నారు. వాటి విలువ 99,440 రూపాయలుగా ఉంటుందన్నారు. స్థానిక ఎస్సై లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు ప్రాథమిక హక్కు

విశాలాంధ్ర - పెంటపాడు: ఓటు ప్రాథమిక హక్కు అని ఎన్నికల రిటర్నింగ్ అధికారి దుర్గేష్ అన్నారు. గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ సమావేశ మందిరంలో ఓటర్ల హక్కుపై మండల తహసీల్దార్ జీవి శేషగిరి అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దుర్గేష్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ సమగ్రతను కాపాడవలసిన బాధ్యత ఓటు హక్కు గల ప్రతి పౌరునిపై ఉందన్నారు. ఓటుహక్కు, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఓటు విలువ బాధ్యతను తెలియజేస్తూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాడేపల్లి సూర్య కళ, ఎంపీటీసీ-3 రెడ్డి సూరిబాబు, ఉప సర్పంచ్ కొవ్వూరి ప్రసాద్ రెడ్డి, డి ఆర్ జి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ ఎం వెంకటేశ్వరరావు, వీఆర్వో ప్రశాంతి, లెక్చరర్స్ జాన్ బాబు, వైకాపా నాయకులు దేవాబత్తుల బాబీ, కొలుపూరి శివ కిరణ్, సీనియర్ ఓటర్లు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం

విశాలాంధ్ర- చాట్రాయి: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని దానిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ నాయకులు పోలవరం పిఎస్సిఎస్ చైర్పర్సన్ చెలికాని బాబ్జి కోరారు. గురువారం మండలం లోని పోలవరం గ్రామంలో జాతీయ వాటర్ దినోత్సవం సందర్భంగా సీనియర్ ఓటర్లను సన్మానించారు.

ఓటు గొప్ప హక్కు : ఓటు హక్కు సువిశాల ప్రజాస్వామ్య భారత దేశంలో చాలా గొప్ప హక్కు అని చాట్రాయి గ్రామపంచాయతీ సర్పంచ్ దామెర ఉషా తెలిపారు. గురువారం చాట్రాయి జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రజాస్వామ్య భారతదేశంలో పేద గొప్ప తారతమ్యాలు లేకుండా సమానత్వం కలిగిన హక్కు ఓటు హక్కు అని ప్రభుత్వ పాలకులను ఉంచా ప్రసాద్ లన్న దించాలన్న ఓటు ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. చాట్రాయి ఎంపీటీసీ శంకు శివకుమారి ఎంపిడిఓ దుర్గా ప్రసాద్ ఎంఈఓ బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

విశాలాంధ్ర-ఆచంట: కొడమంచిలి గ్రామ సచివాలయంలో మండల చాంబర్ అధ్యక్షులు సుంకర సీతారామ్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామ్ మాట్లాడుతూ ఓటు చాలా విలువైనదన్నారు. అందరూ ఓటు వినియోగించుకోవాలని, రాబోయే ఎన్నికల్లో సరైన నాయకుడిని ఎన్నుకోవడానికి ఉపయోగించండి అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ ఓటర్లు నెక్కంటి రాజశేఖర్, వట్టి ముత్యాలు,పాతం ఎట్టి సుబ్బారావు లను సన్మానించారు.

రక్షిత మంచినీటి అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-పోడూరు: పాలకొల్లు నియోజకవర్గ పరిధిలోని పోడూరు మండలంలోని ఎనిమిది గ్రామాలలో 20 ఆవాస ప్రాంతాలకు మంజూరైన రక్షిత మంచినీటి పథకాల పైప్ లైన్ల విస్తరణ పనులకు పాలకొల్లు నియోజకవర్గ వైసిపి కన్వీనర్ గుడాల గోపి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలజీవన్ మిషన్ నిధుల నుండి మంజూరైన పది కోట్ల రూపాయల వ్యయంతో ఈ విస్తరణ పనులు చేపట్టడం జరుగుతున్న దన్నారు. జడ్పిటిసి గుంటూరి పెద్దిరాజు గ్రామ సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి,సొసైటీ డైరెక్టర్ డిటిడిసి బాబు, డీసీసీబీ డైరెక్టర్ జమ్ము మృత్యుంజయరావు వైసీపీ మండల కన్వీనర్ పితాని చిన్నా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

భువనేశ్వరుని కలిసిన రాజ్యలక్ష్మి

విశాలాంధ్ర-నరసాపురం: తెదేపా అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరి" నిజం గెలవాలి" కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా వారిని రాజోలు నియోజక వర్గం, శివకోటిలో డాక్టర్ రాజ్యలక్ష్మి శిరిగినీడి రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి కలిశారు. ఈ కార్యక్రమంలో బోరా చిన్నాయమ్మ, చల్లా పద్మావతి, బొమ్మిడి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం రూరల్: విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి సూచించారు. ఏపీ నిట్ లో చదువుతున్న బీటెక్, ఎంటెక్ విద్యార్థులకు ఎంబీఏ కోర్సుపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ తమ విద్యా సంస్థలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనను అందిస్తున్నామని తెలిపారు. విశాఖపట్నంలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం) ఏపీ నిట్ లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యారులకు క్యాట్ ప్రవేశ పరీక్ష రాయకుండానే ఎంబీఏ, డిప్లొమా ఇన్ మేనేజ్మెంట్ కోర్సులలో చదువుకునే సువర్ణ అవకాశాన్ని కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఐఐఎం ఆచార్యుడు షమీమ్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ తోపాటు ఎంబీఏ చదివిన విద్యార్థులకు ఎన్నో ఉద్యోగ అవకాశాలున్నాయని, వాటిని అందిపుచ్చుకునే స్థాయికి విద్యార్థులు ఎదగాలని వివరించారు. అనంతరం విద్యారుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ లు డాక్టర్ జీబి వీరేష్ కుమార్, డాక్టర్ కురుమయ్య, ఆచార్యులు డాక్టర్ సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ ఓటర్లకు సన్మానం

విశాలాంధ్ర- ఉంగుటూరు: 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఉంగు టూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఉంగుటూరు ఎంపీడీవో ప్రేమన్విత మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం ఒక పండగ లాంటిది అన్నారు. తొలుత డిప్యూటీ తహసిల్దార్ వడ్డేపల్లి దుర్గాప్రసాద్ ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఏడుగురు సీనియర్ ఓటర్లను శాలువా కప్పి సన్మానించారు. జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు అధికారులు బహుమతులు చేశారు. కార్యక్రమంలో డీటీలు సాయి రమేష్ లు , పోతురాజు, ఆర్ఐ సత్యనారాయణ, బూత్ లెవెల్ అధికారులు, వీఆర్వోలు,గ్రామ సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చాం

విశాలాంధ్ర-ఆగిరిపల్లి : ఎన్నికల సందర్భంగా జగన్ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చామని నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు తెలిపారు. మండలంలోని జడ్పీ హై స్కూల్‌లో జరిగిన వై.యెస్ ఆర్ ఆసరా నాల్గవ విడత సంబరాల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుసగా 4 వ విడతగా నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లి మండలంలో 1237 స్వయం సహాయక సంఘా లకు రూ. 12 కోట్ల 55 లక్షల67 వేల 440లు 4 వ విడత కింద జమ చెయ్యటం జరిగిందని ప్రతాప్ వెంకట అప్పారావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి మండలం నాయకులు ,కార్యకర్తలు ,డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

నేడు పరకాల ట్రస్ట్ సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-పోడూరు: భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కవిటంలో పరకాల ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పరకాల ట్రస్ట్ చైర్మన్ పరకాల సూర్యమోహన్ వెల్లడించారు. కవిటంలోని పరకాల ట్రస్ట్ భవనం వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ట్రస్ట్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను ఆయన వివరించారు.

ట్రస్ట్ ఇటీవలి కాలంలో చేసిన సేవా కార్యక్రమాలను అయన వివరించారు. పరకాల ట్రస్ట్ భవనం వద్ద జరిగే రిపబ్లిక్ దినోత్సవ వేడుకలలో స్థానిక పాఠశాలల విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు అందించటం జరుగుతుందన్నారు. ట్రస్ట్ నిర్వహిస్తున్న ఉచిత హోమియో ఆసుపత్రి వద్ద 200 మందికి రోగ నిరోధక మాత్రల పాకెట్స్ ఉచితంగా ఇవ్వటం జరుగుతుందన్నారు. పరకాల ట్రస్ట్ కార్యదర్శి పరకాల రమేష్ బాబు ట్రస్ట్ పరకాల రాజేశ్వరరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

టీడీపీతోనే బీసీలకు భరోసా

విశాలాంధ్ర-మండవల్లి: టీడీపీతోనే బీసీలకు భరోసా వస్తుందని కైకలూరు నియోజకవర్గ పరిశీలకులు మెంటే పార్థసారధి అన్నారు. మండలంలోని లింగాల గ్రామంలో గురువారం టిడిపి నాయకుడు మండవల్లి మండల అధ్యక్షులు నారగాని వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జయహో బీసీ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీలకు రక్షణ కరువైందని, వారికి రక్షణ కల్పించే దిశగా భరోసా ఇచ్చేందుకు టిడిపి-జనసేన జయహో బీసీ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర గౌడ అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీలకు అన్ని విధాల న్యాయం జరిగిందన్నారు. గతంలో టిడిపి బీసీలకు బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్లు ఇచ్చేవారన్నారు. ప్రస్తుతం ఆ కార్పొరేషన్ నిధులన్నీ పక్కదారి పట్టాయని ఆరోపించారు. రాజకీయంగా, పథకాల అమలులో బీసీలకు చంద్రబాబు పెద్దపేట వేసిందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్, టిడిపి నాయకులు బొమ్మనబోయిన విజయలక్ష్మి, తలారి రాజేష్, వీరవల్లి శివయ్య, బివి రావు, వి.నరసింహారావు, కొడాలి వినోద్, పి.వెంకట్ నాయకులు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

రావిచర్లలో ఓటర్లకు సన్మానం



విశాలాంధ్ర - నూజివీడు టౌన్: 14వ జాతీయ ఓటర్స్ డే పురస్కరించుకుని మండలంలోని రావిచర్ల గ్రామంలో గురువారం వయోవృద్ధ ఓటర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, మాజీ ఏఎంసీ చైర్మెన్ కాపా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు సాంకేతిక నైపుణ్యంతో ఎలా వినియోగించుకోవాలో కాపా వివరించారు.

గణతంత్ర భారతం



విశాలాంధ్ర-దేవరపల్లి: తూ.గో.జిల్లా దేవరపల్లి మండలం,యర్నగూడెం లోని జూనియర్ కళాశాల విద్యార్థులకు సామాజిక విశ్లేషకులు, కాలమిస్ట్ సుంకవల్లి సత్తిరాజు "గణ తంత్ర భారతం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుంకవల్లి సత్తిరాజు మాట్లాడుతూ ప్రపంచంలో ఆర్థిక మాంద్యం కొనసాగుతున్నప్పటికీ భారత దేశం తట్టుకుని నిలబడగలగడం విశేషమని పేర్కొన్నారు. దేశ ప్రజల శ్రమశక్తి, యువశక్తి దీనికి కారణమని, భారత దేశానికి యువత ఒక వరమని, యువతకు చదువుతో పాటు, నైపుణ్యత అత్యంత ఆవశ్యకమని వివరించారు. జనవరి 26 వ తేదీన జరిగే 75 వ గణతంత్ర దినోత్సవం దేశ ప్రజల్లో స్ఫూర్తిని నింపాలని ఆశిస్తూ, ఈ సందర్భంగా భారత రాజ్యాంగ మౌలిక స్వరూపం గురించి విద్యార్థులకు కూలంక షంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఇతర అధ్యాపకులు, యువ విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : విశ్రాంతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు గురువారం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం ఖాన్ మాట్లాడుతూ 11వ పీఆర్సీలో తగ్గిన ఎడిషనల్ క్వాంటమ్‌ను యధావిధిగా పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను చెల్లించాలని, 11వ పీఆర్సి ఏరియర్స్ చెల్లించాలని, మెడికల్ రీయంబర్స్మెంట్ 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో పెద్ద ఎత్తున విశ్రాంతి ఉద్యోగులు ఉన్నారు.

రాష్ట్రంలో ప్రజలు వైసీపీనే గెలిపిస్తారు

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి హైస్కూల్ గ్రౌండ్స్‌లో జరిగిన పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు బాసటగా వైయస్ఆర్ ఆసరా 4వ విడత పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కును పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ నాలుగో విడత 1243 సంఘాలకు మొత్తం సొమ్ము 9 కోట్ల 20 లక్షల 24 వేల 936 రూపాయలు జమ చేశారని తెలిపారు. పుట్టబోయే శిశువు నుండి వృద్ధుల వరకు ప్రతి కుటుంబంలో ఏదో రూపేనా ఆర్థిక సహాయం అందజేశారని తెలిపారు. మండల పార్టీ ప్రెసిడెంట్ బద్రీ బాబ్జి అధ్యక్షులు జరిగిన సభలో జడ్పిటిసి గెద్దం సంపద రావు, మండల ఎంపీపీ దంగేటి అచ్యుత జానకి, వైయస్సార్ రాష్ట్ర నాయకులు దంగేటి రాంబాబు, సర్పంచుల సమైక్య అధ్యక్షుడు కడిమి చిన్నవ రాజు, రాష్ట్ర ఆర్టికల్చర్ బోర్డు నెంబర్ జున్నూరి వెంకటేశ్వరరావు, మోటూరి సత్యం కాపు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో ఘనంగా 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎలిమెంటరీ స్కూల్లో ప్రాంగణంలో ఘనంగా 14వ జాతీయ ఓటర్లు దినోత్సవం సందర్భంగా 1950లో భారత్ ఎన్నికల సంఘం ఈసిఐ స్థాపన దినోత్సవంగా పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్లు దినోత్సవం జరుపుకుంటా రని కాకినాడ బీసీ కార్పొరేషన్ ఈడీ, ప్రత్తిపాడు నియోజకవర్గ ఎన్నికల అధికారి శ్రీనివాసరావు అన్నారు. అనంతరం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి అల్లూరి సీతారామరాజు సెంటర్లో మానహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సీనియర్ సిటిజన్లు సన్మానించారు. ఓటర్ ఐడి కార్డులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంవిఆర్ కుమార్ బాబు, ఎంఈఓ వి రాజబాబు, ప్రత్తిపాడు ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దారు టి శ్రీనివాసరావు, కే పుణ్యవతి, మినర్వా స్కూల్ అధినేత రమేష్ రాజు, వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పి గన్నవరంలో : పి గన్నవరంలో గురువారం ఓటర్ల దినోత్సవం మండల తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులు, కళాశాలల విద్యార్థులు పి గన్నవరం మండల తహశీల్దార్ కార్యాలయం నుండి వరకు ఓటర్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హరికోటి శాస్త్రి, మండల విద్యాశాఖ అధికారి కోన హెలినా, గ్రేస్ కాలేజ్ సెక్రెటరీ కరస్పాండెంట్ నల్లి చరణ్, ప్రిన్సిపాల్ పివిఆర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



ఏపీ కాంగ్రెస్ చీఫ్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర - రాజానగరం : ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డికి ఆ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలోని వైఎస్సార్ విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. విశాఖపట్నం, కాకినాడ సిటీల్లో జరిగిన సభలు,జిల్లాల పర్యటన అనంతరం మార్గ మధ్యలో రాజానగరంలోని నరేంద్రపురం కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు.దీనిలో భాగంగా జోహార్ వైయస్ఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన తీనమర్ డప్పులతో స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి పల్లంరాజు,మాజీ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,పీసీసీ వర్కింగ్ అధ్యక్యులు సుంకర పద్మశ్రీ ,యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్కీరాజు రామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిల శేషగిరి,మార్టిన్ లూథర్, అంకం గోపీ, కూరెళ్ళ గంగరాజు, డాక్టర్ వడియర్, ముప్పిడి శ్రీను, దూలం అరుణ్ తేజ, దూలం కిషోర్,తదితర నాయకులను అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం జనవరి 25 ఓటర్ల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్వో కెవివి సత్యనారాయణ, ఎంపీడీవో వెంకట్ రామన్ ఆధ్వర్యంలో మండల అధికారులు అంతా కలిసి ర్యాలీగా బయలుదేరి ఓటు హక్కు యొక్క విశిష్టతను, ప్రాముఖ్యతను గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. అధికారులంతా మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన గొప్ప వరం ఓటు హక్కు అని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత ఓటు హక్కు పై తల్లిదండ్రులకు వృద్ధులకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ఇద్దరు వృద్ధ ఓటర్లను పిలిచి అధికారులంతా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ యుపిఆర్డి మూర్తి, ఆర్ఐ సురేష్, ఎంఈఓ నాయక్, మండల అధికారులు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఆధ్వర్యంలో జనరిక్ షాపు

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు కూనపురెడ్డి రాంబాబు ఆధ్వర్యంలో రాజోలు బైపాస్ రోడ్డులో కనక దుర్గ గుడి సమీపంలో ఏర్పాటు చేసిన జనరిక్ మందుల షాపును గురువారం ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాపాక మాట్లాడుతూ ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ కేంద్రాల ఏర్పాటులో భాగంగా రాజోలు పీఏసీఎస్ జన ఔషధి షాపు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఇప్పటికే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ప్రభుత్వం రైతులకు ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై రుణాలు ఇవ్వడమే కాకుండా పెట్రోలు బంకులు ఏర్పటు చేసిందని, జనరిక్ మందుల షాపులను ఏర్పాటు చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ ఏ రాధా కృష్ణా రావు, ఎస్‌డిఎల్‌సిఓ ఏసు నాయన, రాజోలు డిసిసిబి మేనేజర్ ఎం స్టీఫెన్, రాజోలు సిఈఓ భాస్కర్, డైరెక్టర్లు కట్టా సత్యనారాయణ, గెద్దం కాశీ రావు, చెల్లింగి ఈశ్వరి, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో ఫ్యాషన్ బ్రాండ్ 'రంగీత' స్టోర్ ప్రారంభం

విశాలాంధ్ర-కాకినాడ: ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్స్ షోరూమ్ రంగీత కాకినాడలో ఏర్పాటయింది. రిపబ్లిక్ డే పురస్కరించుకొని 'రంగీత' తమ స్టోర్ ను కాకినాడ ఎస్ఆర్ఎంటి మాల్ నందు గురువారం ప్రారంభించారు. భారతీయ నటి మేఘనా లోకేష్ చేతుల మీదుగా జరిగిన ఈ ఈ ఫ్యాషన్ బ్రాండ్ రెండవ అంతస్తు లో ప్రారంభించిన ఈ స్టోర్ రాష్ట్రంలో తమ రెండవ కేంద్రమని స్టెల్లారో బ్రాండ్ సీఈవో హిమాన్షు చక్రభర్తి తెలిపారు. స్టెల్లారో బ్రాండ్స్ క్రింద డైరెక్ట్-టు-కన్స్యూమర్ (డి2సి) భారతీయ ఫ్యాషన్ బ్రాండ్ అయిన రంగిత, తన రెండవ ప్రత్యేకమైన బ్రాండ్ అవుట్‌లెట్‌ను గ్రాండ్ ఓపెనింగ్ ప్రకటించిందన్నారు. దాని ముద్రను ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు విస్తరించిందన్నారు. విశాఖపట్నంలోని గాజువాకలో దాని మొదటి స్టోర్ అద్భుతమైన విజయాన్ని సాధించిన తర్వాత, రంగిత ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాంతాల ఫ్యాషన్ అవసరాలను తీర్చడం ద్వారా తన భౌతిక ఉనికిని విజయవంతంగా విస్తరించిందన్నారు.

జీ తెలుగులో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ భగవంత్కేసరి, డ్యాన్స్ రియాలిటీ షో సూపర్ జోడీ ప్రారంభం

విశాలాంధ్ర-తూర్పు గోదావరి: థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న యాక్షన్ఎంటర్టైనర్ భగవంత్ కేసరి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ఈ నెల 28వ తేదీన అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు ప్రేక్షకులను బుల్లితెర, వెండితెరపై అలరిస్తున్న తారలు తమ జోడీతోకలిసి జంటగా తమలోని ప్రతిభను నిరూపించుకునేందుకు సూపర్ జోడీవేదికను జీ తెలుగు అందిస్తోందన్నారు. నందమూరి బాలకృష్ణ హ్యాట్రిక్ హిట్ భగవంత్కేసరి 28వ తేది సాయంత్రం 5:30 గంటలకు మెగాప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగాసూపర్ జోడిప్రారంభం, ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, జీతెలుగులో మాత్రమే ప్రసారమవుతుందన్నారు. సక్సెస్ఫుల్ నాన్ఫిక్షన్ షోలతో అలరించిన జీ తెలుగు ఈఆదివారం సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షో సూపర్ జోడిని ప్రారంభిస్తోందనీ తెలిపారు. చాలా రోజుల విరామం తర్వాత ప్రముఖ యాంకర్ ఉదయ భాను జీతెలుగు సూపర్ జోడి షోతో రీఎంట్రీ ఇవ్వనున్నారన్నారు. ఈ షోకి న్యాయనిర్ణేతలుగా ఎవర్గ్రీన్నటి మీనా, ప్రముఖ కొరియోగ్రాఫర్ రఘుమాస్టర్, హీరోయిన్శ్రీదేవి విజయ్ కుమార్ వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా జీ తెలుగు 'బనావో బేటీకో షేర్' కాంటెస్ట్ని నిర్వహించనుందన్నారు. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన వారు సర్ప్రైజ్ గిఫ్ట్లు పొందుతారని వివారించారు.

తొర్రేడులో బెస్ట్ ఆగ్రో లైఫ్ ఆధ్వర్యంలో ఫార్మా మీట్

విశాలాంధ్ర-రాజమండ్రి: వ్యవసాయ రసాయన పరిశ్రమలో అగ్రగామి సంస్థ బెస్ట్ ఆగ్రోలైఫ్, ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా లోని తొర్రేడు గ్రామంలో (రాజమండ్రి ప్రాంతం) విజయవంతమైన మెగా ఫార్మర్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 200 మంది ప్రగతిశీల రైతులు పాల్గొన్నారు. ఈ మెగా ఫార్మర్ మీట్ బెస్ట్ ఆగ్రోలైఫ్ యొక్క విస్తృతమైన ఆగ్రో-కెమికల్స్ పోర్ట్‌ఫోలియో గురించి రైతులకు అవగాహన కల్పించింది, వరి సాగు కోసం రూపొందించిన ఉత్పత్తులపై ప్రత్యేక దృష్టి సారించింది. విస్తారా, సిటీజెన్, యాక్సెమాన్ మరియు ట్రికలర్ లతో సహా కీలక ఉత్పత్తుల ప్రత్యేకతలను తెలిపింది, హాజరైన రైతుల నుండి సానుకూల స్పందనను అందుకుంది. "ఈ మెగా ఫార్మర్ మీట్ విజ్ఞాన మార్పిడికి వేదికగా పనిచేసింది, బెస్ట్ ఆగ్రోలైఫ్ మరియు వ్యవసాయ సమాజం మధ్య బలమైన సంబంధాన్ని పెంపొందించింది. సుసంపన్నమైన భవిష్యత్తు కోసం స్థిరమైన వ్యవసాయ పద్ధతులను నిర్ధారిస్తూ వినూత్న పరిష్కారాలతో రైతులకు మద్దతు ఇవ్వడానికి కంపెనీ కట్టుబడి ఉందని బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ నేషనల్ మార్కెటింగ్ మేనేజర్ సారా నర్సయ్య చెప్పారు.

తిరుమల కాలేజీలో ఘనంగా సరస్వతి హోమం

విశాలాంధ్ర- రాజమహేంద్రవరం రూరల్ : కాతేరులో ని తిరుమల విద్యా సంస్థల ఆవరణలో గురువారం నాగబట్ల కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో వింజమూరి సుబ్బారావు బృందంచే సరస్వతి హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగభట్ల కామేశ్వర శర్మ మాట్లాడుతూ గురువారం, పౌర్ణమి ఒకే రోజు రావడం చాలా విశిష్టమన్నారు. ఈరోజు సరస్వతి అమ్మవారిని పూజించడం చాలా మంచిదని తెలిపారు. తిరుమల విద్యాసంస్థల అకాడమీ డైరెక్టర్ జి.సతీష్ బాబు దంపతులు హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తిరుమల విద్యాసంస్థ ప్రిన్సిపల్ శ్రీహరి, విద్యార్థులు ఉపాధ్యాయ, ఉపాధ్యాయతర, సిబ్బంది, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు